## ఓటరు జాబితాలో అభ్యంతరాలు తప్పనిసరిగా అధికారులకు తెలపాలి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (27 ఆగస్ట్ 2026)** మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెల గూడా డివిజన్ లోని చల్లా లింగారెడ్డి హై స్కూల్ లో ఎస్ ఐ ఆర్ సంబంధించి గ్రామ సభ జరిగింది. ఓటరు జాబితాలో తప్పులు ఉంటే లేదా అభ్యంతరాలు తెలపాలనుకుంటే సెప్టెంబర్ 16, 2026 లోపు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 17 న ఎన్నికల సంఘం ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసిందన్నారు. సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. అక్టోబర్ 19, 2026 న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారన్నారు. ఫారం-6 కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి (అక్టోబర్ 1, 2026 నాటికి 18 నిండిన వారు), ఫారం-8: చిరునామా, మొబైల్ నంబర్ లేదా ఓటరు కార్డులో ఇతర వివరాల మార్పులు,సవరణల కోసం దరఖాస్తు చేయాలని కోరారు. గ్రామ సభలో పాల్గొన్న మీర్ పేట్ డివిజన్ అధ్యక్షుడు చల్లా బాల్ రెడ్డి, జిల్లెలగూడ డివిజన్ అధ్యక్షుడు సిద్దాల శ్రీశైలం, కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్, బీ ఎల్ ఏలు సైదులు యాదవ్, లలితమ్మ , పో రెడ్డి సురేందర్ రెడ్డి, పరశురాం, సందీప్ కుమార్, ప్రభు లింగం, నరసింహా రాజు, శ్రీను , బీ ఎల్ ఓలు పాల్గొన్నారు.

## జల్‌పల్లి సర్కిల్‌లో వార్డు సభలు విజయవంతం



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (27 ఆగస్ట్ 2026)** ఎస్ ఐ ఆర్ కు సంబంధించి నోటీసులు అందుకున్న వారు నిర్ణీత తేదీల్లో సంబంధిత ధృవపత్రాలతో విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలి హాజరుకాకపోతే ఓటు హక్కుకు సంబంధించిన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి సర్కిల్ పరిధిలో నిర్వహించిన వార్డు సభలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ 2026కు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలను ప్రజల సమక్షంలో ప్రదర్శించి, అభ్యంతరాలను స్వీకరించారు. అయితే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు అందలేదని జల్‌పల్లి సర్కిల్ ఏఈఆర్‌ఓ, డిప్యూటీ కమిషనర్ బి. వెంకట్ రామ్ తెలిపారు. కొత్తపేట, ఎర్రకుంట, జల్‌పల్లి, శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలు, వీ.ఐ.పీ. స్కూల్, హుడా హైస్కూల్, యూనిసన్ స్కూల్, పహాడీ షరీఫ్ వార్డ్ కార్యాలయంలో వార్డ్ సభలు నిర్వహించారు. జల్‌పల్లి సర్కిల్ పరిధిలోని 74 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మొత్తం 23,223 నోటీసులు జారీ చేస్తున్నట్లు ఏఈఆర్‌ఓ, డీసీ బి. వెంకట్ రామ్ తెలిపారు. ఈ నోటీసులకు సంబంధించిన విచారణలు ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 8 వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**నోటీసుల విచారణ తేదీలు, కేంద్రాలు:**

ఆగస్టు 29న కొత్తపేట ప్రభుత్వ పాఠశాల, ఓయస్టర్ అకాడమీ, రాయల్ కాలనీ ఆగస్టు 31న ఎర్రకుంట ప్రభుత్వ పాఠశాల, సుఫా మిషన్ స్కూల్ సెప్టెంబర్ 1న జల్‌పల్లి, శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల సెప్టెంబర్ 2న వాది హుడా ప్రభుత్వ పాఠశాల, యూనిసన్ స్కూల్ సెప్టెంబర్ 3న పహాడీ షరీఫ్ వార్డు కార్యాలయం సెప్టెంబర్ 5న ఓఎస్ డిగ్రీ కాలేజ్, వీ.ఐ.పీ. స్కూల్ సెప్టెంబర్ 7న షైన్ మోడల్ స్కూల్, హుడా హైస్కూల్ సెప్టెంబర్ 8న గోల్డెన్ జూబ్లీ స్కూల్ నోటీసులు అందుకున్న వారు నిర్ణీత తేదీల్లో సంబంధిత ధృవపత్రాలతో విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని ఏ ఈ ఆర్ ఓ సూచించారు. విచారణకు హాజరుకాకపోతే ఓటు హక్కుకు సంబంధించిన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బి. వినయ్ కుమార్, డీఈఈ ఇష్రత్ అయేషా, ఏఈఈలు వినీత్, సుధాకర్, జ్యోతి, స్వప్న, సూపర్‌వైజర్లు, బూత్ లెవెల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జోగిని తలంటిన అధిష్టానం

**విజయవాడ :** మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత జోగి రమేష్ కుటుంబ వివాదం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. కుటుంబ కలహాలను, వైవాహిక సమస్యలను నేరుగా పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ ద్వారా బయటపెట్టి, దానికి రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేయడంపై వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు చెబుతున్నారు. వ్యక్తిగత తప్పులను లేదా కుటుంబ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పార్టీ ప్లాట్‌ఫామ్‌ను వాడుకోవడం వల్ల వైఎస్సార్‌సీపీ ఇమేజ్ తీవ్రంగా దెబ్బతింటోందని తాడేపల్లి వర్గాలు భావిస్తున్నాయి.వివాదం ముదిరి జోగి రమేష్ కోడలు మేఘన స్వయంగా మీడియా ముందుకు వచ్చి మాట్లాడటంతో ఈ వ్యవహారం మరింత సున్నితంగా మారింది. అత్తారింట్లో తనకు జరిగిన అన్యాయాన్ని, వేధింపులను వివరిస్తూనే.. న్యాయం కోసం సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసినా ఫలితం లేకపోయిందని, జగన్ మోహన్ రెడ్డిని కలవడానికి కూడా అవకాశం దక్కలేదని ఆమె బహిరంగంగా వెల్లడించడం పార్టీకి మింగుడుపడటం లేదు. సమాజంలోనూ, చట్టపరంగానూ ఇలాంటి సున్నితమైన కుటుంబ వ్యవహారాల్లో సాధారణంగా బాధితురాలిగా నిలిచే మహిళల వైపే ప్రజా సానుభూతి ఎక్కువగా ఉంటుంది. పైగా, బయటపడిన వీడియోలు కొన్నే, అసలు ఆధారాలు ఇంకా చాలా ఉన్నాయి అని మేఘన హెచ్చరించడంతో ఇది పార్టీకి మరింత డ్యామేజ్ తెచ్చిపెడుతుందనే భయం వైఎస్సార్‌సీపీలో మొదలైంది.ఆరోగ్యపరమైన, వైవాహికపరమైన వైఫల్యాలు తెలిసి కూడా పెళ్లి చేసి జీవితాన్ని నాశనం చేశారనే ఆరోపణలతో పాటు, మత విశ్వాసాలు, కట్న వేధింపుల వ్యవహారాలను కూడా బయటకు లాగడం వల్ల ప్రతిపక్షాలకు మంచి రాజకీయ అస్త్రం దొరికినట్లయింది. ఓవైపు జగన్ సహా పార్టీ కీలక నేతల పేర్లను ఈ వివాదంలోకి లాగడం, మరోవైపు మతపరమైన అంశాలు ప్రజల్లోకి వెళ్లడం పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకుపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. అందుకే జోగి తీరుపై జగన్ అసహనంతో ఉన్నట్లుగా చెబుతున్నారు.ఈ పరిణామాలన్నింటినీ తీవ్రంగా పరిగణించిన వైఎస్సార్‌సీపీ నాయకత్వం.. జోగి రమేష్‌ను హెచ్చరించినట్లు సమాచారం. వ్యక్తిగత లే, కుటుంబ సంక్షోభాలకు వైఎస్సార్‌సీపీకి చుట్టవద్దని న, పార్టీ పేరును ఈ వ్యవహారంలోకి లాగవద్దని తాడేపల్లి ప్యాలెస్ నుంచి కఠిన ఆదేశాలు వెళ్లినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. లీగల్‌గానూ, వ్యక్తిగతంగానూ తేల్చుకోవాల్సిన సమస్యలను రాజకీయంగా మార్చవద్దని చెప్పినట్లుగా తెలుస్తోంది. వీలైనంత త్వరగా వివాదాన్ని ముగించుకోవాలని ఆదేశించినట్లుగా చెబుతున్నారు

## నాణ్యతా లోపంతో కుంగిన బ్రిడ్జి సీసీ రోడ్డు



**మన తొలివెలుగు, మహబూబ్ నగర్ బ్యూరో** : ?రేవల్లి - నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై పంట పొలాల వెళ్లే సాగునీరు కాలువపై ఇటీవల నిర్మించిన బ్రిడ్జి సీసీ రోడ్డు ప్రారంభానికి ముందే పెద్ద రంధ్రంతో కుంగిపోయింది. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మాజీ జడ్పీటీసీ భీమయ్య, మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ?ఈ మార్గం గుండా నిత్యం పొలం ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, నాగర్‌కర్నూల్ వెళ్లే వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, భారీ వాహనాలు ఏదైనా రంధ్రంలో చిక్కుకుంటే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## జిల్లెలగూడలోని లార్డ్స్ హై స్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు






**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (27 ఆగస్ట్ 2026)**రాఖీ ఒక దారం కాదు ప్రేమను నమ్మకాన్ని బాధ్యతను గుర్తుచేసే, బంధాలను అనుబంధాలను కలిపే పవిత్రమైన రాఖీ అని, సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించేలా తోటి వారితో సోదర భావాన్ని పెంపొందించుకునేలా రాఖీ పండుగ దోహదపడుతుందని లార్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ సిద్ధాల బీరప్ప తెలిపారు.లార్డ్స్ హై స్కూల్, జిల్లెలగూడలో రక్షాబంధన్ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాలతో ఆత్మీయ వాతావరణంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం రంగురంగుల అలంకరణలతో, అందంగా ముస్తాబైన వేదికతో పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం కలిసి ఎంతో వైభవంగా జరుపుకున్నారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల అంతా సందడి వాతావరణం నెలకొంది.ఆత్మీయంగా రాఖీ కట్టిన ఉపాధ్యాయులు వేడుకల్లో ముఖ్య ఆకర్షణగా డైరెక్టర్ సిద్ధాల శ్రీలత , ప్రిన్సిపాల్ శ్రీ ఎం.ఎల్. మారియన్ కి తొలి రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకలకు శ్రీకారం చుట్టారు. పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ ఉత్సాహంగా పాల్గొని చైర్మన్ సిద్ధాల బీరప్ప కి, వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాస్ రెడ్డికి, ప్రిన్సిపాల్ ఎం.ఎల్. మారియన్ కి సిబ్బందికి రాఖీలు కట్టి తమ ఆప్యాయతను, గౌరవాన్ని వ్యక్తం చేశారు. లార్డ్స్ హై స్కూల్‌లో నిర్వహించిన ఈ రక్షాబంధన్ వేడుకలు ప్రేమకు రాఖీ, బంధానికి బలం, అనుబంధానికి ప్రతీకగా నిలిచాయి.

తరగతుల వారీగా విద్యార్థుల సంబరాలు విద్యార్థులు తరగతుల వారీగా రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. రంగురంగుల వేషధారణలు, రాఖీలతో అలంకరించుకున్న విద్యార్థులు, అందంగా ముస్తాబైన వేదిక వేడుకలకు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి. ఉపాధ్యాయులు రక్షాబంధన్ పండుగ యొక్క ప్రాధాన్యత, అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ఆప్యాయత, అనుబంధం గురించి చైర్మన్ సిద్ధాల బీరప్ప విద్యార్థులకు వివరించారు. రక్షాబంధన్ కేవలం అన్నా చెల్లెళ్ల అనుబంధానికి మాత్రమే పరిమితం కాకుండా, మన మధ్య ఉన్న ప్రేమ, బాధ్యత, పరస్పర రక్షణ మానవీయ విలువలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రేమ, గౌరవం, బాధ్యత వంటి గొప్ప విలువలను అలవర్చుకోవాలని సూచించారు.వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రక్షాబంధన్ మన సంబంధాల విలువను గుర్తు చేసే పవిత్రమైన పండుగ అని అన్నారు. ప్రేమతో కట్టే రాఖీ మన మధ్య ఉన్న బంధాన్ని మరింత బలపరుస్తుందని, విద్యార్థులు ఒకరినొకరు గౌరవిస్తూ స్నేహభావంతో మెలగాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ, రక్షాబంధన్‌లోని అసలైన సందేశం పరస్పరం ఒకరికొకరు అండగా నిలవడం, ప్రేమను పంచుకోవడం, బాధ్యతతో మెలగడమేనని తెలిపారు. పాఠశాల కుటుంబంలోని ప్రతి ఒక్కరీ మధ్య ఉన్న ఆత్మీయత, అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ఎం.ఎల్. మారియన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. రక్షాబంధన్ ద్వారా విద్యార్థులు ప్రేమ, కరుణ, గౌరవం, బాధ్యత ఐక్యత వంటి విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీశైలం దేవస్థానంలో భారీ ప్రక్షాళన..

**కర్నూలు :** శ్రీశైలం దేవస్థానంలో వరుస వివాదాల నేపథ్యంలో భారీ ప్రక్షాళన ప్రారంభమైంది. పరిపాలనలో సమర్థత, పారదర్శకత కోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు 37 మంది ఉద్యోగులను అంతర్గతంగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పులు దేవస్థానం దైనందిన కార్యకలాపాల్లో మెరుగైన సమన్వయాన్ని తీసుకువస్తాయని అంచనా. నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానంలో వరుస వివాదాల నేపథ్యంలో భారీ స్థాయిలో అంతర్గత బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. పరిపాలనలో మార్పులు, విధుల నిర్వహణలో సమన్వయం కోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు 37 మంది ఉద్యోగులను స్థానికంగా అంతర్గత బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పర్యవేక్షణ స్థాయి అధికారి నుంచి అటెండర్, హెల్పర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వరకు వివిధ కేటగిరీలకు చెందిన సిబ్బంది ఈ బదిలీల్లో ఉన్నారు.దేవస్థానం పరిపాలన సౌలభ్యం, విధుల సమర్థవంతమైన నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ అంతర్గత బదిలీలు చేపట్టినట్లు ఈఓ శ్రీనివాసరావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఇతర విభాగాలు, స్థానాల్లోకి మార్చడంతో పరిపాలనా వ్యవస్థలో కొత్త సమీకరణాలు చోటుచేసుకోనున్నాయి.బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే సంబంధిత ఉద్యోగులు ప్రస్తుతం నిర్వహిస్తున్న విధుల నుంచి రిలీవ్ అయి, ఉత్తర్వుల్లో కేటాయించిన నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఈఓ స్పష్టం చేశారు. ఉద్యోగుల విధుల మార్పు ప్రక్రియలో ఎలాంటి

## కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గుడికి రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (27 ఆగస్ట్ 2026)** కందుకూరు మండల పరిధిలోని లేమూర్ గ్రామం లో అతి ప్రాచీనమైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గుడికి ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నిధులతో రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాత్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ ఇమ్మిడి జంగయ్యలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిధులు కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గుల్వి కృష్ణ, సురసాని శ్రీకాంత్ రెడ్డి, డిల్లి బాలకృష్ణ, గుల్వి జైపాల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్. రహీమ్, భరత్ రెడ్డి సాత్విక్ రెడ్డి, గుడి పంతులు రామకృష్ణ శర్మ, తోషన్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

## ప్రసిద్ధిగాంచిన రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో హుండీ చోరీ చేసిన గుర్తు తెలియని అగంతకుడు





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ( 27 ఆగస్ట్ 2026)**రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసీ పరిధిలోని రావిర్యాలలోని ప్రసిద్ధ గాంచిన సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగ నెంబర్ ప్లేట్ లేని బైక్ పై ఆలయానికి వచ్చి ముఖానికి మాస్కు ధరించి అమ్మవారి గర్భాలయంలో రాత్రి 2: 40 కు చొరబడ్డాడు. కేవలం 10 నిమిషాల్లోనే అమ్మవారి ఆలయం ముందు ఉన్న హుండీని రాడుతో పెకిలించి ఏమాత్రం భయం లేకుండా దర్జాగా ఎత్తు కెళ్లాడు. గురువారం ఉదయం ఆలయానికి వచ్చిన పూజారికి హుండీ కనిపించకపోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది.సమాచారం అందుకున్న ఆలయ కమిటీ సభ్యులు ఆదిబట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆలయంలోని సీసీ కెమెరాల ఫుటేజీని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని భక్తులు కోరుతున్నారు.

## రావిరాల ప్రభుత్వ బడిలో ఆకతాయిల వీరంగం. డిజిటల్ మానిటర్ ధ్వంసం



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (27 ఆగస్ట్ 2026)** ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సింది పోయి, కొందరు ఆవారాగాలు బరితెగించి ప్రవర్తించారు. జీహెచ్ఎంసీ పరిధి రావిరాల గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని దుండగులు బీభత్సం సృష్టించారు. ప్రభుత్వ పాఠశాలలోని డిజిటల్ తరగతి గదిని ధ్వంసం చేసి, ప్రభుత్వ ఆస్తికి తీవ్ర నష్టం కలిగించిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్‌ను కొందరు గుర్తు తెలియని ఆకతాయిలు లక్ష్యంగా చేసుకున్నారు. రాత్రి వేళల్లో పాఠశాల కాంపౌండ్‌లోకి చొరబడ్డారు. తరగతి గది తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అక్కడ ఏర్పాటు చేసిన విలువైన డిజిటల్ బోర్డు ను రాళ్లతో కొట్టి ధ్వంసం చేశారు. ప్రభుత్వం పిల్లల భవిష్యత్తు కోసం అందించిన విలువైన డిజిటల్ పరికరాలను ఇలా నాశనం చేయడం సహించరానిదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజీలు పరిశీలించి బాధ్యులను గుర్తించి శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

